నేడు బాలాజీనగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం పర్యటించనున్నారు. కార్పొరేటర్ శిరీష బాబురావుతో కలిసి వివేక్‌నగర్, కైత్లాపూర్, మెజిస్టిక్‌హిల్స్, టి. అంజయ్యనగర్ ప్రాంతాల్లోని శ్మశానవాటికలను పరిశీలించనున్నారు. ఉదయం 8.30 గంటల నుంచి శ్మశానవాటికల్లో మౌలిక వసతుల కల్పన కోసం ఇంజనీరింగ్, జలమండలి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే పర్యటిస్తున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.13, వంకాయ రూ.23, బెండకాయ రూ.45, పచ్చిమిర్చి రూ.35, బజ్జిమిర్చి రూ.25, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.11, బీన్స్ రూ.50, క్యారెట్ రూ.21, గోబిపువ్వు రూ.30, దొండకాయ రూ.35, చిక్కుడుకాయ రూ.35, గోరుచిక్కుడు రూ.40, బీట్‌రూట్ రూ.21, క్యాప్సికం రూ.40, ఆలుగడ్డ రూ.23, కీర రూ.23, దోసకాయ రూ.21, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.20, కంద రూ.55, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.34,మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.40, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగకాయలు రూ.10-12, పచ్చిబఠాణి రూ.33, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండుమిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.200, చింతపండు రూ.140, పండుమిర్చి రూ.80, ఉసిరి రూ.40, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.65, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ప్రసన్న వెంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే హాజరు



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రసన్న వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు ఆలయంలో అఖండ దీపం వెలిగించారు. అనంతరం గోపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పర్వత్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ సబీహబేగం

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

అల్లాపూర్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లో నీటి సరఫరా సరిగ్గా లేదని కాలనీవాసుల ఫిర్యాదుతో కార్పొరేటర్ సబీహబేగం బుధవారం ఆ ప్రాంతంలో పర్యటించారు. కుళాయిల ద్వారా కలుషిత తాగునీరు సరఫరా అవుతోందని కార్పొరేటర్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్డు, విద్యుత్ దీపాల పునరుద్ధరణ వంటి సమస్యలను బస్తీవాసులు సబీహబేగం దృష్టికి తెచ్చారు. నీటి సమస్యపై ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించాలని కార్పొరేటర్ సబీహబేగం జలమండలి గాయత్రి నగర్ సెక్షన్ మేనేజర్ అన్వేత్‌కుమార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబాజాహెద్ షరీఫ్, టీఆర్ఎస్ రాజు, బద్రు నాయక్, బ్రహ్మ, కళ్యాణ్, శ్రీనివాస యాదవ్, అప్పన్న, శంకర్, కొండయ్య, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం



మోదీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంతారావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై అన్ని వర్గాల ప్రజలూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని బీజేపీ కూకట్‌పల్లి నియోజకర్గం ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. ఈ మేరకు నియోజకవర్గ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టి అందరి మనస్సులు చూరగొన్నారన్నారు. రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌లో అందరికీ మేలు జరిగేలా ఉందని తెలిపారు. కార్యక్రమంలో సూర్యప్రకాష్‌రావు, ప్రీతంరెడ్డి, పద్మయ్య, కుమారస్వామి, సురేందర్‌రెడ్డి, రఘురాం, గురుప్రసాద్, వినోద్‌కుమార్‌గౌడ్, భగవంత్‌రెడ్డి, కిరణ్, శేఖర్, సూరిబాబు, వేణు, గోపాల్, శ్రీను, సుధా, రేవతి, సులోచన, వరలక్ష్మి, లహరి తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



కేపీహెచ్‌బీ డివిజన్‌కు చెందిన విజయలక్ష్మి అనారోగ్యంతో చికిత్స తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా నిధులు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును బాధితురాలి భర్త ఎంఎస్ఎం రాజుకు బుధవారం రూ.2 లక్షల విలువ చేసే చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి)

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంత నగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్‌లో భాగంగా చేపట్టనున్న పనుల కోసం గురువారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వసంతనగర్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2, సర్దార్ పటేల్‌నగర్, ఎస్ఎస్‌కాలనీ, ధర్మారెడ్డికాలనీ, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు గోకుల్ ప్లాట్స్ ఆరోఫేజ్, సాయినగర్, సర్దార్‌పటేల్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

సైకిల్ దుకాణంలో అగ్నిప్రమాదం

- ఇద్దరు వ్యక్తులకు స్వల్పగాయాలు
- మంటలు అదుపు చేసిన జీడిమెట్ల ఫైర్ సిబ్బంది

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): దూలపల్లి రోడ్డులోని ఓ సైకిల్ షాప్ దుకాణంలో బుధవారం సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. జీడిమెట్ల ఫైర్‌సిబ్బంది మంటలను అదుపుచేయడంతో ప్రమాదం తప్పింది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రతన్‌లాల్ అనే వ్యక్తి దూలపల్లి గ్రామం, ప్రభుత్వ పాఠశాల పక్కన సాయిరాం సైకిల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 5.35 నిమిషాల సమయంలో దుకాణంలో అగ్నిప్రమాదం సంభవించడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో రతన్‌లాల్, షాపులో పనిచేసే మరో యువకునికి స్వల్ప గాయాలయ్యాయి. గ్యాస్ రీఫిల్లింగ్ లేదా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల గాని మంటలు ఎగిసిపడి ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు



డా. వెన్న మమత

ఇంటర్వ్యూ

- ప్రజలు వినియోగించుకోవాలి
- కూకట్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ వెన్న మమత
- 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడి

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయడం ఎంత ప్రమాదమో.. ప్రతీ అంశం గురించి ఆందోళన చెందడమూ అంతే ప్రమాదం అనే విషయం గుర్తుంచుకోవాలి. ఏ చిన్న అనారోగ్యం వచ్చినా ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి లక్షలు చెల్లించడం కంటే సమీపంలోని బస్తీ దవాఖానా, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు చేయించుకోవాలి. ప్రభుత్వ దవాఖానాలో అన్ని రకాల రక్తపరీక్షలు, స్కానింగ్, ఎక్స్‌రే, ఈసీజీ వంటి రోగ నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నవి. వీటిని పేద, మధ్య తరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కూకట్‌పల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా. వెన్న మమత బుధవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

డయాగ్నోస్టిక్ వల్ల కలిగే ప్రయోజనాలు

కూకట్‌పల్లి యూపీహెచ్‌సీ కేంద్రం ప్రాంగణంలోనే అన్ని రకాల రక్త పరీక్షలు, అల్ట్రా సౌండ్, ఎక్స్‌రే, ఈసీజీ, గర్భిణులకు సంబంధించిన స్కానింగ్‌లు ఉచితంగా చేస్తారు. 24 గంటల్లో రిపోర్ట్స్ ఇస్తున్నాం. ఇవి కాకుండా అన్ని రకాల జ్వరాలకూ సంబంధించిన పరీక్షలు కూడా చేస్తున్నాం. అవసరాన్ని బట్టి యాంటీ బయాటిక్స్ కోర్సు వాడేలా మందులు, సిరప్‌లు ఇస్తున్నాం.

✦ డయాబెటిక్, హైపర్ టెన్షన్ బాధితులకు మీరు ఇచ్చే సలహా ఏంటి

డయాబెటిక్, హైపర్‌టెన్షన్ అనేది సర్వసాధారణమైన సమస్య. కానీ వాటిని నిర్లక్ష్యం చేయకుండా రెగ్యులర్‌గా వైద్యులను సంప్రదిస్తూ మందులు వాడుకుంటే సమస్య అదుపులో ఉంటుంది. ఇందుకోసం బస్తీ దవాఖానాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు పరీక్షలు చేసి ప్రతినెలా మందులు ఇస్తున్నాం. నిర్లక్ష్యం చేస్తే కంటి, గుండె, కిడ్నీ, బ్రెయిన్ వంటి వ్యాధుల బారిన పడతారు.

✦ గర్భిణులకు మీరు ఇచ్చే సూచనలు ఏమిటి

బిడ్డకు జన్మనిచ్చేందుకు ప్రతీ స్త్రీకి ఎంతో ఇష్టం, ఆసక్తి. కడుపులో బిడ్డ కన్ఫర్మేషన్ అయిన దగ్గర నుంచి డెలివరీ అయ్యే వరకూ చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రతీనెల వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకొని మందులు వాడాలి. స్కానింగ్స్ తీయించుకోవాలి. పుట్టబోయే బిడ్డ కోసం పోషకాహారం, బలంగా ఉండేందుకు మందులు వాడాలి.

✦ కూకట్‌పల్లి ప్రాంతంలో కుక్కకాటు కేసులు రోజురోజుకు ఎందుకు పెరుగుతున్నవి

కుక్కకాటు వ్యాక్సిన్ కోసం వచ్చే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉంది. మా వద్దకు రోజుకు 15 - 20 మంది వస్తున్నారు. వ్యాక్సిన్ కొరత లేకుండా చూసుకుంటున్నాం. కుక్క కాటు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకున్నా ఒక్కోసారి చిన్న గాటు అని నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే ప్రభుత్వ దవాఖానాల్లో వ్యాక్సిన్ వేయించుకోవాలి.

✦ ప్రజలు ఆస్పత్రులకు వచ్చేలా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

అందరికీ ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ప్రతీ చిన్న ఆరోగ్య సమస్య కోసం ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లకుండా మీ సమీపంలోని బస్తీ దవాఖానా, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తే సమస్యకు సంబంధించిన సమస్త సమాచారం తెలుసుకొని వారికి అవసరమైన పరీక్షలు, స్కానింగ్ ఇతరత్రా అన్నీ ఉచితంగా చేసి మందులు కూడా ఇస్తాం. జబ్బు పెద్దది అయితే గాంధీ, ఉస్మానియా, నిలోఫర్ ఆస్పత్రులకు మేమే పంపిస్తాం.

సమస్యల పరిష్కారంపై నేడు సమావేశం

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం గురువారం కేపీహెచ్‌బీలోని సబ్ స్టేషన్ కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏడీఈ మాణిక్యాలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్‌పర్సన్, టెక్నికల్, ఫైనాన్స్, కన్స్యూమర్ ఎఫైర్స్ సభ్యులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. టీజీఎస్‌పీడీసీఎల్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు ఏమైనా సమస్యలుంటే రాతపూర్వకంగా తెలియజేస్తే అప్పటికప్పుడే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అధిక బిల్లులు, మీటర్ రీడింగ్, న్యూ కనెక్షన్, పేర్పుమార్పిడి తదితర సమస్యలుంటే ఉదయం 10.30 నుంచి 1 గంట వరకు సమావేశంలో ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చని తెలిపారు.

బాలానగర్ ఎస్ఐ బదిలీ

బాలానగర్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): బాలానగర్ ఎస్‌సి. సుభాష్ బదిలీ అయ్యారు. బాలానగర్ సెక్టార్-1 ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన మోయినాబాద్‌కు బదిలీపై వెళ్లనున్నారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి బుధవారం సైబరాబాద్ పరిధిలో ఎస్ఐ బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావుతో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు



ఉత్సాహంగా డప్పు కొడుతూ తన సంఘీభావాన్ని వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

ఎస్సీ వర్గీకరణకు మద్దతిస్తాం..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- వర్గీకరణకు గత ప్రభుత్వంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారని వెల్లడి

బాలానగర్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'లక్ష డప్పులు-వేయి గొంతులు'కు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. బుధవారం వైజంక్షన్ వద్ద కూకట్‌పల్లి ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దండోరా కార్యక్రమంలో పాల్గొని డప్పు కొడుతూ అందరిలో ఉత్సాహాన్ని నింపారు. మొదట కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎస్సీ వర్గీకరణ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణను ఆమోదించాలని కేసీఆర్ కేంద్రానికి వినతి పత్రాన్ని అందజేశారని, వర్గీకరణపై కేంద్రం ఆమోదించి ఏడాది గడిచినా రేవంత్ సర్కార్ వర్గీకరణ బిల్లును అమలు చేయలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగ నిర్వహించబోయే లక్ష డప్పులు-వేయి గొంతులు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనకు ప్రభుత్వం అడ్డుకోకుండా అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన యుగంధర్‌రెడ్డి



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న యుగంధర్‌రెడ్డి

శాసనసభ, శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలపడంపై కూకట్‌పల్లి కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి తన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలానగర్‌లో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును అమోదింపచేసి మాదిగల పట్ల ప్రేమను సీఎం చాటారన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని సాహసాన్ని చేసి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింప చేసి మాదిగ సోదరులకు దేవుడయ్యారని మాదిగ సోదరుల తరపున సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకుని మాదిగలకు న్యాయం చేస్తూ వారిని అక్కున చేర్చుకున్న సీఎం చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ కలలుగన్న సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీతో, సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోనే సాధ్యపడిందని తన మనోభావాన్ని వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన మందకృష్ణ మాదిగకు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణతో రానున్న రోజుల్లో మాదిగలకు మంచి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.





కాలిపోతున్న టీ స్టాల్, మంటలను ఆర్పుతున్న ఫైరింజన్ సిబ్బంది

టీ స్టాల్‌లో అగ్నిప్రమాదం

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): కైత్లాపూర్ రోడ్డులోని టీ టైం టీస్టాల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం సమయంలో గ్యాస్ లీకయింది. దీంతో పెద్ద ఎత్తున మంట, దట్టమైన పొగలు రావడంతో అక్కడ ఉన్నవారు పరుగులు తీశారు. టీ టైం ప్రాంగణంలోనే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నుంచి గ్యాస్ లీకై ఈ ప్రమాదం జరిగిందని ఎస్ఎఫ్‌వో జగన్‌మోహన్ తెలిపారు. కూకట్‌పల్లి ఫైరింజన్ సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. సుమారు 10 లక్షల విలువైన సామగ్రి దగ్ధం అయినట్లు తెలిపారు. ఈ మేరకు కూకట్‌పల్లి పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

ఉనికి కాపాడుకోవడానికే బడ్జెట్‌పై దుష్ప్రచారం



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూర్యారావు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలం చెందిన కాంగ్రెస్ పాలకులు కేవలం తమ ఉనికి కాపాడుకోడానికే బడ్జెట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సూర్యారావు ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వికాసిత్ భారత్ లక్ష్యంగా కేంద్రప్రభుత్వం పేదరిక నిర్మూలన లక్ష్యంగా సామాన్యులకు మేలు చేకూర్చేలా బడ్జెట్ రూపొందించిందని తెలిపారు. ప్రధాని దేశ ప్రజలకు వసతులు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతుంటే కాంగ్రెస్ పాలకులు అబద్దపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ పాలకులపై మండిపడ్డారు.



సంబరాల్లో ఎస్సీ విభాగం నాయకులు

బాలానగర్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): శాసనమండలి, శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా గాంధీభవన్‌లో జరిగిన సంబరాల్లో బాలానగర్, ఫతేనగర్, ఓల్డుబోయినపల్లికి చెందిన కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ఏఐసీసీ నాయకుడు సంపత్‌కుమార్ ఎస్సీ నాగరిగారి ప్రీతంను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి చీటకోరు కృష్ణ జిల్లా శివ, కూకట్‌పల్లి ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జిల్లా శివ, ఏ బ్లాకు మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టి ప్రసన్నకుమార్, సీనియర్ నాయకులు మదన్‌మోహన్, నాయకులు రావూష్, వినయ్‌గౌడ్, నరేశ్, చందూ, మహిళా నాయకులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు యువకుల ఆత్మహత్య

- ఒకరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. మరొకరు సీఏ విద్యార్థి

అమీర్‌పేట, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. ఒకరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కాగా మరొకరు సీఏ చదువుతున్నాడు. ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా బూగారం మండలం బోపాల్‌పూర్ గ్రామానికి చెందిన గంతల కుమార్(28) గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ బీకేగూడ సంజయ్ గాంధీనగర్ కాలనీలో తన స్నేహితుడు గంగాధర్‌తో కలిసి ఉంటున్నాడు. బుధవారం ఉదయం గంగాధర్ బయటకు వెళ్లి తిరిగివచ్చేసరికి కుమార్ ఉరేసుకుని కనిపించాడు. గంగాధర్ ఫిర్యాదు మేరకు అక్కడకు చేరుకున్న పోలీసులు సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. 'ఈ జీవితం నాకు నచ్చలేదు నన్ను క్షమించండి' అని అందులో ఉంది. పోలీసులు కేసు నమోదు చేశారు.

బాపూనగర్ హాస్టల్‌లో సీఏ విద్యార్థి..

మంగళవారం రాత్రి సీఏ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కర్నాటక రాయ్‌చూర్ జిల్లాకు చెందిన రాజుశెగ్గి కుమారుడు అమర్‌జిత్ (18) ఎస్ఆర్‌నగర్ బాపూనగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ సీఏ చదువుతున్నాడు. డిసెంబర్ 22న పరీక్షలు రాసి సొంత గ్రామానికి వెళ్లాడు. పరీక్ష లు సరిగా రాయలేదని బాధపడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. జనవరి 27న మరో పరిక్ష రాయాల్సి ఉండగా తిరిగి నగరానికి వచ్చి హాస్టల్ ఉన్నాడు. మంగళవారం ఉదయం కళాశాలకు వెళ్లాల్సి ఉండగా తన ఆరోగ్యం బాగాలేదని గదిలోనే ఉన్నాడు. రాత్రి 10.30 గంటల సమయంలో రూమ్‌మేట్ ఎంత పిలిచినా తలుపులు తీయకపోవడంతో హాస్టల్ నిర్వాహకులకు తెలియజేశాడు. వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు తెరిచి చూడగా అమర్‌జిత్ ఉరి వేసుకుని కనిపించాడు. ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు విచారణ జరిపి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

బడ్జెట్‌పై నిరసన

- కేంద్ర బడ్జెట్ పక్షపాత వైఖరికి అద్దం పడుతోంది: సీఐటీయూ



అంబేడ్కర్ విగ్రహం వద్ద బడ్జెట్‌పై నిరసన వ్యక్తం చేస్తున్న ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లతో రాజశేఖర్

బాలానగర్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ బాలానగర్ మండల ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు నిరసనకు దిగారు. వైజంక్షన్ అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం చేపట్టిన నిరసనలో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయక కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు గొడుగు పడుతున్నట్లు ఉందని, స్కీం వర్కర్ల ప్రస్తావనే బడ్జెట్‌లో లేదన్నారు. కరోనా సమయంలో రోగులను కంటికి రెప్పలా కాపాడిన ఆశావర్కర్లకు కనీస వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. బీజేపీ పాలిత ప్రాంతాలు, అనుబంధ కూటమి ప్రభుత్వాలకు ఎక్కు బడ్జెట్‌ను కేటాయించి, ప్రతిపక్ష ప్రభుత్వ రాష్ట్రాలకు మొండిచెయ్యి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శంకర్, అనిత, సబియా, సంతోష్, రేణుక, భాగ్యలక్ష్మి, దీప్తి, మంజుల, కరుణ, రవళి, కుమారి పాల్గొన్నారు.

ట్రాఫిక్‌ను తగ్గించేందుకు కసరత్తు

- రోడ్డు విస్తరణను పరిశీలించిన అధికారులు



బాలానగర్ టీ జంక్షన్ నుంచి ఫతేనగర్ ఫ్లైఓవర్ రోడ్డు విస్తరణను పరిశీలిస్తున్న అధికారులు

ఫతేనగర్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): బాలానగర్ టీ జంక్షన్ నుంచి ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా బల్కంపేట వరకు ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు కావలసిన ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. వివిధ విభాగాలకు చెందిన ఆరుగురు ఉన్నతాధికారులు బుధవారం ఫతేనగర్ నుంచి బాలానగర్ టీ జంక్షన్ వరకు పాదయాత్ర చేసి రోడ్డు వెడల్పుకు కావాల్సిన అంశాలను పర్యవేక్షించారు. రద్దీగా ఉండే ఫతేనగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిపై రెండువైపులా ఉన్న ఫుట్‌పాత్‌ను తొలగించి విస్తరిస్తే కొంతమేర ట్రాఫిక్ సమస్య తగ్గే వీలుందని అధికారులు అంచనా వేసారు. బల్కంపేట నుంచి సనత్‌నగర్‌కు సర్వీసు రోడ్డు, రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చటం, అవసరం ఉన్నచోట సిగ్నల్స్ ఏర్పాటు చేయడంపై అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేశ్ కుమార్, కూకట్‌పల్లి సర్కిల్ డిప్యూటీ సిటీ ప్లానర్ కే.ఎస్. మెహరా, ఎలక్ట్రికల్ ఏఈ వీన, జీహెచ్‌ఎంసీ డిఈ స్రవంతి, డివిజన్ ఏఈ రాధాకృష్ణ, జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్ డీఈ సందీప్ పాల్గొన్నారు.



నాయకులతో కలిసి డప్పు కొడుతున్న జగదీశ్వర్‌గౌడ్

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

గచ్చిబౌలి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి ప్రకటించినందుకు ఆ పార్టీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జీ జగదీశ్వర్‌గౌడ్ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు మేలు చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వే చేసిందన్నారు. బుధవారం నల్లగండ్లలో జగదీశ్వర్‌గౌడ్ నాయకులతో కలిసి అంబేద్కర్, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన నాయకులు పాల్గొని సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరిగౌడ్, హన్మంత్, కిరణ్, రాజేష్, రాంచందర్, జహంగీర్, యాదయ్య, విజయ్‌భాస్కర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, సురేందర్, రాజేంద్రగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, సాంబశివరావు, ఉరిటి వెంకట్రావు, రాములుగౌడ్, మన్నేపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు

వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక వేడుకలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్‌రోడ్డులోని వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీపుష్పయాగం, మహాపూర్ణాహుతి, వసంతోత్సవం, శ్రీచక్ర పెరుమాళ్ స్నానంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, హైదర్‌నగర్ డివిజన్ టీడీపీ నాయకులు కొడాలి రవికుమార్, రామకోటేశ్వరరావు, సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్, నర్సింగ్‌రావు, దానయ్య, రాము, విష్ణు, నరేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, కలీం పాల్గొన్నారు.



శివయ్య మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

ఘనంగా శివయ్య మహాపడిపూజ

గచ్చిబౌలి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ మస్తాన్‌నగర్ కాలనీలో స్థానికులు జరిగిన శివయ్య మహాపడిపూజలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, అనిల్, లక్ష్మయ్య, రాజు, స్థానికులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు చేస్తున్న దృశ్యం

పనులు ప్రారంభం

గచ్చిబౌలి, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): తొలగించని విద్యుత్ స్తంభాలతో పొంచివున్న ప్రమాదం అని 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి జీహెచ్ఎంసీ అధికారులు బుధవారం స్పందించారు. జోనల్ కార్యాలయం ముందు జాతీయ రహదారి మసీద్‌బండ చౌరస్తాలో రోడ్డు విస్తరణలో భాగంగా అధికారులు విద్యుత్ స్తంభాలు తొలగించకపోవడంతో వాహనదారుల ఇబ్బందులు పడుతున్నారని కథనం ప్రచురితమైంది. దీనిపై శేరిలింగంపల్లి సర్కిల్ డీఈ ఆనంద్, అధికారులు ఆ ప్రాంతాల్లో పర్యటించి అసంపూర్తి పనులు ప్రారంభించారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలు త్వరలోనే తొలగిస్తామని తెలిపారు.



రక్తదానం చేస్తున్న అధ్యాపకులు, సిబ్బంది

సిద్ధార్థ కాలేజీలో రక్తదాన శిబిరం

హైదర్‌నగర్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్‌లోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కాలేజీలో రక్తదాన శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రెసిడెంట్ భాస్కరరావు, కళాశాల డైరెక్టర్ మధుసూదన్‌రావు, అరవింద్‌రావు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని వారు అభినందించి ప్రశంసపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పద్మప్రియ, చంద్రశేఖర్‌నాథ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆల్ర్ఫాజోలం తయారీదారుడికి 14 ఏళ్ల జైలు

● రూ.లక్ష జరిమానా

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): గుట్టుగా ఆల్ర్ఫాజోలం మత్తుపదార్థాన్ని తయారు చేస్తూ.. డీఆర్ఐకి పట్టుబడ్డ నిందితుడికి రంగారెడ్డి జిల్లా న్యాయస్థానం 14 ఏళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెల్లడించింది. డీఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. డీఆర్ఐ హైదరాబాద్ జోన్‌కు చెందిన అధికారులు విశ్వసనీయ సమాచారం మేరకు సైబరాబాద్ పరిధిలోని ఓ పారిశ్రామికవాడలో గుట్టుగా ఆల్ర్ఫాజోలం తయారు చేస్తున్న ప్రాంతంపై 2017 జూలైలో దాడిచేశారు. ప్రధాన నిర్వాహకున్ని అదుపులోకి తీసుకొని, రూ.27.82 లక్షల విలువైన 18.55 కేజీల ఆల్ర్ఫాజోలంను, 619.14 కేజీల ప్రాసెసింగ్ ముడిసరుకును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని విచారించగా.. నగరంతో పాటు మెదక్, నల్గొండ జిల్లాలలోనూ ఆల్ర్ఫాజోలం తయారీ కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తేలింది. ఈ క్రమంలో అక్కడా దాడిచేసిన డీఆర్ఐ అధికారులు మొత్తం రూ.4,92,79,800 విలువైన మత్తుపదార్థాలను సీజ్ చేశారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం విచారణ పూర్తి చేసిన అధికారులు సాక్ష్యాధారాలు సేకరించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు జిల్లా జడ్జిముందు విచారణకు బుధవారం వచ్చింది. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి 14 ఏళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించినట్లు డీఆర్ఐ అధికారులు వెల్లడించారు.

మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ ప్రారంభమయ్యేనా?

● 9 ఏళ్లుగా పూర్తికాని గోపన్‌పల్లితండా హాల్
● నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు
● ఇబ్బందులు పడుతున్న ప్రజలు





గోపన్‌పల్లితండా మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్, 2023లో శంకుస్థాపన చేసిన శిలాఫలకం

రాయదుర్గం, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెడితే ప్రజలకు ఎంతో మేలు చేకూరడం ఖాయం. కానీ వాళ్లు ఆ దిశగా కృషి చేయడం లేదు. ఫలితంగా లక్షలు వెచ్చించి నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పేద ప్రజలకు అందుబాటులోకి రాక నిరుపయోగంగా ఉంది. నిర్మాణం జరిగి 9 ఏళ్ల గడుస్తున్నా ఇప్పటికీ ప్రజలకు అందుబాటులోకి రాలేదు గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లితండాలోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్. ఈ హాల్ ప్రజలకు అందుబాటులోకి వస్తే సుమారు పదివేల మందికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. కానీ 9ఏళ్లగా ప్రజలు ఎదురుచూస్తునే ఉన్నారు. అది మాత్రం అందుబాటులోకి రావడం లేదు. కేవలం హాల్ మాత్రమే నిర్మించి వదిలేశారు. దీంతో అది ఆకతాయిలు, మద్యం బాబులకు అడ్డాగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రెండుసార్లు శంకుస్థాపన

గోపన్‌పల్లితండా 4 ఎకరాల స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి అప్పటి మంత్రి మహేందర్‌రెడ్డి 1.70 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన చేశారు. కొంత వరకు నిర్మాణం చేసి ఆరేళ్ల వదిలేశారు. ఆ తర్వాత నిర్మాణంలో జాప్యం కావడంతో నిధుల సమస్య తలెత్తడంతో రెండుసార్లు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అదనపు నిధులు 1.72 కోట్లు కేటాయించి రెండోసారి అక్టోబరు 6 2023లో శంకుస్థాపన చేశారు. పనులు పూర్తి కావాల్సిన తరుణంలో హడావిడిగా గతేడాది మళ్లీ ప్రారంభించారు.

● మొదటిసారి శంకుస్థాపన చేశాక ఫస్ట్ ఫ్లోర్, గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం చేసి వదిలేశారు. రెండోసారి శంకుస్థాపన చేసిన తర్వాత గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్‌ఫ్లోర్, స్టీల్‌తో నిర్మాణం చేసిన దానికి గోడల నిర్మాణం, కిచెన్, మూత్రశాలలు, స్నానపుగదులు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు, చేతులు కడుకోవడానికి ఏర్పాట్లు చేశారు. కొత్తగా గేటు, గ్రీనరీ, ప్రహరీ, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. మరికొన్ని పనులు చేయాల్సి ఉండగానే గతేడాది హడావిడిగా ప్రారంభించారు. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు పూర్తి చేసి మల్టిపర్పస్ పంక్షన్‌హాల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

నీటి సౌకర్యం కరువే

మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ 9 ఏళ్ల తర్వాత పూర్తి చేశామన్నారు. కేవలం హాల్ నిర్మాణం చేసి చేతులెత్తేశారు. కనీసం నీటి సౌకర్యం కూడా కల్పించకపోవడం అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది. అంతేకాకుండా హాల్ మాత్రమే నిర్మించడంతో ఏ ఫంక్షన్ జరిగినా టెంట్ సామగ్రి బయటి నుంచి తెచ్చుకోవాల్సిందే. ఎన్నికల ముందు హడావిడిగా ప్రారంభించినా ఇప్పటి వరకూ ఒక్క ఫంక్షన్ కూడా చేయలేని పరిస్థితి ఉంది. మౌలిక సదుపాయలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వాహ్‌... రుచులు..!



సమావేశంలో వంటలను చూపుతున్న ఈడీ ఫిరోజ్‌సద్రి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): మంచి భోజనాన్ని ప్రేమించినంతగా మరేది ప్రేమించలేని వారెందరో..! అందునా బెంగాలీలను గురించి చెప్పేదేముంది. భోజనం, విభిన్న రుచుల ప్రయోగంలో వారెప్పుడూ ముందే ఉంటారు. ఆ రుచులను నగరవాసులకు గత కొన్నేళ్లగా రుచి చూపుతోన్న ఓహ్! కలకత్తా తమ 25వ వార్షికోత్సవ వేడుకలను జరుపుకుంటోంది. దీనిలో భాగంగా సరికొత్త మెనూను బుధవారం విడుదల చేసింది.

మాదాపూర్‌లోని రెస్టారెంట్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫిరోజ్‌సద్రీ మాట్లాడుతూ 'తమ స్పెషాలిటీ రెస్టారెంట్స్ వ్యవస్థాపకులు అంజన్ చటర్జీ మానస పుత్రిక ఓహ్! కలకత్తా. ఇప్పుడు ఇండియాలో 9 ఔట్‌లెట్లు ఉన్నాయి. తమ 25వ వార్షికోత్సవ సందర్భంగా సరికొత్త మెనూ రూపొందించారు. బ్రిటీష్ ఏలుబడిలోని కలకత్తా, సంప్రదాయ కలకత్తా రుచుల సంగమంలా ఈ రుచులు ఉంటాయి. ప్రాన్ మలైకర్రీ, జాక్‌ఫ్రూట్ టిక్కీ. అంగ్లో ఇండియన్ చికెన్ కట్లెట్, ఆమ్ అదా మ్యాంగో మాచ్, పిటాయ్ పరోటా, హిల్సాపటూరీ వంటి ఎన్నో రకాలను జోడించామ'న్నారు. కలకత్తా రెస్టారెంట్ అనగానే బెంగాలీలు మాత్రమే వస్తారని చాలామంది అనుకుంటారు కానీ, హైదరాబాద్‌లో తమ రెస్టారెంట్‌ను సందర్శించే వారిలో 40 శాతం మంది కాస్మోపాలిటన్ నగరవాసులతో పాటుగా స్థానికులు ఉంటున్నారని ఆయన చెప్పుకొచ్చారు.

మంత్రిని కలిసిన ఎఫ్‌జీసీసీ అసోసియేషన్ సభ్యులు



ఎఫ్‌జీసీసీ అసోసియేషన్‌తో కలిసి మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీతో కలిసి ఫెడరేషన్ ఆఫ్ గేటెడ్ కమ్యూనిటీస్ సైబరాబాద్ ఎఫ్‌జీసిసి అసోసియేషన్ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం కలిశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ తెలంగాణ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్-2011 ప్రకారం నమోదు చేయబడిన రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్స్ యొక్క చట్టపరమైన స్థితిని సమర్థించడం, తగిన వేలాది మంది ఆర్‌డబ్ల్యూకు ప్రయోజనం చేకూర్చడం, సభ్యులు ప్రయోజనాలు పరిరక్షించడంపై వినతిపత్రం అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, కావూరి అనిల్, ఎఫ్‌జీసీసీ సభ్యులు సాయిరవిశంకర్, మాగంటి సత్యనారాయణ, హరిప్రసాద్‌రావు, శివప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

వీసాలేదు.. పాస్‌పోర్టు లేదు

● నగరంలో పట్టుబడ్డ నైజీరియన్
● డ్రగ్స్ స్మగ్లర్‌గా మారకముందే స్వదేశానికి పంపే ప్రయత్నం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి వీసా, పాస్‌పోర్టు లేకుండా నగరంలో తిరుగుతున్న నైజీరియన్‌ను హెచ్ న్యూ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించిన క్రమంలో ముంబైలో అరెస్టయి, రెండేళ్ల జైలు జీవితం గడిపి వచ్చినట్లు తేలింది. అతడు డ్రగ్స్ స్మగ్లర్‌గా మారకముందే వెంటనే డిపోర్టేషన్ ద్వారా నైజీరియాకు పంపాలని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశించారని హెచ్ న్యూ డీసీపీ వైవీ సుధీంద్ర తెలిపారు. బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ పూర్తి వివరాలు వెల్లడించారు. నైజీరియాకు చెందిన ఇకెచుకువు సెల్విస్టర్ అలియాస్ సెల్విస్టర్ 2012లో బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడు. ముంబైలో క్లాత్ బిజినెస్ చేస్తూ.. ఇక్కడ తక్కువ ధరకు కొనుగోలు చేసిన క్లాత్స్‌ను నైజీరియాకు ఎగుమతి చేసేవాడు. 2019లో ముంబై పోలీసులు సెల్విస్టర్‌ను పాస్‌పోర్టు కేసులో అరెస్టు చేశారు. దాంతో అతను ముంబై సెంట్రల్ జైల్లో జైలు శిక్ష అనుభవించి వచ్చాడు. ఆ తర్వాత ముంబైలోని ఉల్వే ప్రాంతంలో ఉంటున్న నైజీరియన్ స్నేహితుల వద్దకు చేరి అక్కడే ఉంటున్నాడు. స్నేహితులంతా డ్రగ్స్ సరఫరాలో ఆరితేరుతుండగా.. అతను మాత్రం ఇంకా అలాంటి నేరాలకు పాల్పడలేదు. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం హైదరాబాద్‌లో ఉంటున్న స్నేహితుల వద్దకు వచ్చాడు. వారు కూడా ముంబై, బెంగళూరుకు చెందిన ప్రధాన డ్రగ్స్ స్మగ్లర్స్‌తో లింకులు ఉన్నవారే కావడం గమనార్హం. సెల్విస్టర్ వారితో కలిసి నగరంలో అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో హెచ్ న్యూ పోలీసులకు సమాచారం అందింది. ఇన్‌స్పెక్టర్ డానియెల్ టీమ్ రంగంలోకి దిగి సెల్విస్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా.. వీసాగానీ, ఎలాంటి పాస్‌పోర్టుగానీ లేవని, అదే కేసులో గతంలో ముంబైలో అరెస్టయినట్లు తేలింది. హెచ్ న్యూ పోలీసులు ఎఫ్ఆర్ఆర్‌వో సహకారంతో డిపోర్టేషన్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని డీసీపీ సుధీంద్ర వెల్లడించారు.



పర్వత్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

అల్లాపూర్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లో నీటి సరఫరా సరిగ్గా లేదని కాలనీవాసుల ఫిర్యాదుతో కార్పొరేటర్ సబీహాబేగం బుధవారం ఆ ప్రాంతంలో పర్యటించారు. కుళాయిల ద్వారా కలుషిత తాగునీరు సరఫరా అవుతోందని కార్పొరేటర్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, విద్యుత్ దీపాల పునరుద్ధరణ వంటి సమస్యలను బస్తీవాసులు సబీహాబేగం దృష్టికి తెచ్చారు. నీటిసమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ప్రియురాలు మాట్లాడటం లేదని మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

రాయదుర్గం, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): ప్రియురాలు మాట్లాడటం లేదని మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిషా రాష్ట్రం గంజాము జిల్లా జిలంగ్ గ్రామానికి చెందిన ధర్మ ప్రధాన(29) రెండు నెలల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి రాయదుర్గంలోని అపర్ణ కన్‌స్ట్రక్షన్స్‌లో టవర్ క్రేన్ ఆపరేటర్‌గా పనిచేస్తు అక్కడే లేబర్ హౌస్ రూమ్‌నెంబర్ 43లో నివాస ఉంటున్నాడు. కాగా అతడి స్వగ్రామంలో ఓ యువతితో ప్రేమ వ్యవహారం ఉంది. కొద్ది రోజులుగా ఆ యువతి ధర్మతో మాట్లాడకపోవడంతో మనస్తాపం చెందాడు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఆ యువతికి వీడియో కాల్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి ఉరి వేసుకున్నాడు. ఆ యువతి వెంటనే వారి బంధువులకు చెప్పడంతో వారు నగరంలోని బంధువులకు సమాచారం అందించారు. వారు వెళ్లి చూసేసరికి ధర్మ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించారు. దీంతో వారు రాయదుర్గం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిజాంపేట రోడ్డులో హైడ్రా కూల్చివేతలు



కాంపౌండ్ వాల్‌ను కూల్చివేస్తున్న అధికారులు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట రోడ్ లోని మాజీ సైనికోద్యోగికి కేటాయించిన ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారి నుంచి హైడ్రా విముక్తి కల్పించింది. గత సోమవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ నిర్వహించిన ప్రజావాణిలో మాజీ సైనికోద్యోగి సీతామరాజు నిజాంపేట రోడ్‌లోని శ్రీశ్రీహోలిస్టిక్ హాస్పటల్ వెనుక తనకు ప్రభుత్వం కేటాయించి 300 గజాల స్థలాన్ని ఓ స్థానిక మహిళ ఆక్రమించి గేట్లు పెట్టి లోనికి రానీయటం లేదంటూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫిర్యాదులో నిజానిజాలు విచారించి ఆక్రమణ జరిగిందని నిర్ధారించారు. బుధవారం పోలీసులు రక్షణలో మహిళ చెర నుంచి ఆ స్థలానికి ఉన్న గేట్లు, కాంపౌండ్ వాల్‌ను జేసీబీతో తొలగించారు.

● క్షీరాభిషేకం



బడ్జెట్‌లో తెలంగాణాకు నిధులు కేటాయించినందుకు బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ వంశిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం బుధవారం చేశారు. అనంతరం పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

- హైదర్‌నగర్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి)

ఏఐతో పనిచేసే స్టార్టప్‌ల కోసం ప్రత్యేకంగా

ఫండ్ ఆఫ్ ఫండ్ !

ఫోర్త్ సిటీలో ఏఐతో పనిచేసే సంస్థలకు ప్రత్యేక ఏర్పాట్లు

ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్-25లో ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్



సమ్మిట్‌లో పాల్గొన్న జయేష్‌రంజన్‌కు జ్ఞాపికను అందజేస్తున్న

హైదరాబాద్‌సిటీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): స్టార్టప్‌ల కోసం సీ-డాక్ సహకారంతో సాంకేతిక మౌలిక వసతులు కల్పించనున్నామని తెలంగాణా ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖల ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. మాదాపూర్‌లోని టీ-హబ్‌లో జరిగిన ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్ 2025కు ఆయన ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏఐపై తమ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిందన్నారు. సీ-డాక్ సహకారంతో రూపొందించిన మౌలిక వసతులలో మొదటి 1000 గంటలను పూర్తి ఉచితంగా వినియోగించుకోవడంతో పాటుగా ఆ తరువాత వినియోగానికి రాయితీ ధరలలో చెల్లించే అవకాశం కలిస్తున్నామన్నారు. ఏఐ సిటీలో స్టార్టప్‌ల కోసం ప్రత్యేక మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నామన్న ఆయన హైదరాబాద్ నగరాన్ని డాటా సెంటర్ రాజధానిగా మలిచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. హెల్త్‌కేర్ రంగంలో పనిచేసే వారికి ఏఐ ఆధారిత డాటా సెంటర్లను అందుబాటులో ఉంచే ప్రయత్నం చేస్తున్నామంటూ హైదరాబాద్‌తో పాటుగా తెలంగాణాలో ఏదైనా ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగి డాటాను వినియోగించుకునే, లేదంటే వారిని చేరుకునేందుకు తగిన సహాయాన్ని అందించేందుకు తమ కు తెలంగాణా ఆరోగ్య శాఖ అనుమతి ఇచ్చిందన్నారు. ఈ కారణం చేత స్టార్టప్‌లు పీఓసీల కోసం ఈ డాటాను వినియోగించుకోవచ్చన్నారు. నిధుల లేమితో ఇబ్బంది పడుతున్న స్టార్టప్‌లకు సహాయపడేందుకు ఫండ్ ఆఫ్ ఫండ్స్‌ను సృష్టించబోతున్నామని, గత ఏడెనిమిదేళ్లగా ఈ ఆలోచన చేస్తున్నప్పటికీ, రాబోయే బడ్జెట్‌లో అది సాకారం కానుందన్నారు. ఈ బడ్జెట్‌లో అధిక శాతం ఏఐతో పనిచేసే స్టార్టప్‌లకు వెళ్లే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంలోనే తెలంగాణా ప్రభుత్వం ఫోర్త్‌సిటీలో ఏఐ కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేస్తుందని వివరించారు. ఆరోగ్యసంరక్షణ రంగంలో కృత్రిమమేథస్సు పై జరిగిన ఈ సదస్సులో దాదాపు 21 స్టార్టప్ లు తమ ఆలోచనలను పెట్టుబడిదారులు, ఏం జెల్ ఇన్వెస్టర్ల ముంగిట వెల్లడించారు. రోగ నిర్ధారణ పరంగా కచ్చితత్వం, సమర్థత కోసం కృషి చేస్తోన్న అగ్నిడియస్ ఏఐ, ఔత్సాహిక వ్యాపారాల కోసం ఏఐ ఆధారిత పరిష్కారాలతో మేనేజ్ మై స్టార్టప్, ఆటోమేషన్ ద్వారా రోగిని కలిసే విధానంను విప్లవాత్మీకరించే నాగ్గెట్ డాట్ ఏఐ, ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్ వేదిర సెట్ వి డాట్ ఏఐ లాంటి స్టార్టప్‌లు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో సైయెంట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి, మాథ్ సీఈవో రాహుల్ పైత్, మీటీ స్టార్టప్ హబ్ సీఈవో పన్నీర్‌సెల్వన్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు యువకుల ఆత్మహత్య

● ఒకరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. మరొకరు సీఏ విద్యార్థి

అమీర్‌పేట, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. ఒకరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కాగా మరొకరు సీఏ చదువుతున్నాడు. ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా బూగారం మండలం బోపాల్‌పూర్ గ్రామానికి చెందిన గంతల కుమార్(28) గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ బీకేగూడ సంజయ్‌గాంధీనగర్ కాలనీలో తన స్నేహితుడు గంగాధర్‌తో కలిసి ఉంటున్నాడు. బుధవారం ఉదయం గంగాధర్ బయటకు వెళ్లి తిరిగివచ్చేసరికి కుమార్ ఉరేసుకుని కనిపించాడు. గంగాధర్ ఫిర్యాదు మేరకు అక్కడకు చేరుకున్న పోలీసులు సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. 'ఈ జీవితం నాకు నచ్చలేదు నన్ను క్షమించండి' అని అందులో ఉంది. పోలీసులు కేసు నమోదు చేశారు.

బాపునగర్ హాస్టల్‌లో సీఏ విద్యార్థి

మంగళవారం రాత్రి సీఏ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కర్నాటక రాయ్‌చూర్ జిల్లాకు చెందిన రాజుశెగ్గి కుమారుడు అమర్‌జిత్ (18) ఎస్ఆర్‌నగర్ బాపునగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ సీఏ చదువుతున్నాడు. డిసెంబర్ 22న పరీక్షలు రాసి సొంత గ్రామానికి వెళ్లాడు. పరీక్షలు సరిగా రాయలేదని బాధపడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. జనవరి 27న మరో పరీక్ష రాయాల్సి ఉండగా తిరిగి నగరానికి వచ్చి హాస్టల్ ఉన్నాడు. మంగళవారం ఉదయం కళాశాలకు వెళ్లాల్సి ఉండగా తన ఆరోగ్యం బాగాలేదని గదిలోనే ఉన్నాడు. రాత్రి 10.30 గంటల సమయంలో రూమ్‌మేట్ ఎంత పిలిచినా తలుపులు తీయకపోవడంతో హాస్టల్ నిర్వాహకులకు చెప్పాడు. వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు తెరిచి చూడగా అమర్‌జిత్ ఉరి వేసుకుని కనిపించాడు. ఆత్మహత్యకు గల కారాణాలపై పోలీసులు విచారణ జరిపి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.


ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను శాలువాతో సన్మానిస్తున్న మహిళలు

బీఆర్‌ఎస్ పార్టీ విప్‌ను కలిసిన నాయకులు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం పని చేసే నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలంగాణ శాసనసభ బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ విప్‌గా ఎమ్మెల్యేను నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘం నాయకులు జీడిమెట్ల డివిజన్ పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చి, ఆయనను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.


దుకాణ యజమానితో మాట్లాడుతున్న కమిషనర్ కృష్ణారెడ్డి

సకాలంలో ఇంటి పన్నులు చెల్లించాలి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): సకాలంలో ఇంటి, ట్రేడ్‌టాక్స్‌లు చెల్లించాలని కొంపల్లి పురపాలక సంఘం కమిషనర్ ఎస్. కృష్ణారెడ్డి అన్నారు. పురపాలకసంఘం పరిధి లోని ఏడవ వార్డు, శ్రీనివాస్ కాలనీలో దుకాణాలను ఇంటిపన్నులు, ట్రేడ్ లైసెన్స్‌లను పరిశీలించి ట్యాక్స్ చెల్లిస్తున్నారా? ట్రేడ్ లైసెన్స్ ఉందా? లేదా? అని తెలుసుకొని లేనివారికి లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటేశం,వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.


కాలనీవాసులతో మాట్లాడుతున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: కొలన్

నిజాంపేట్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ రాజీవ్‌గృహకల్ప సముదాయంలో స్థానికుల వినతి మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి బుధవారం పర్యటించారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలకొన్న సమస్యల విషయమై మున్సిపల్ ప్రత్యేక అధికారితో మాట్లాడటంతో పాటు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజీవ్‌గృహకల్ప మహిళలు ఉన్నారు.


మల్లికార్జునస్వామి జాతరకు హాజరు కావాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న కాలనీ వాసులు

అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం : ఎమ్మెల్సీ

▸▸ జాతరకు హాజరు కావాలని ఆహ్వానం

దుండిగల్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): ప్రజా అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శంభీపూర్‌లోని కార్యాలయంలో ఆయనను కలవడానికి వచ్చిన పలు కాలనీ ప్రజలతో మాట్లాడి సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. అదేవిధంగా గాజులరామారం ప్రాంతంలోని మల్లికార్జునస్వామి జాతరకు హాజరు కావాలని ఎమ్మెల్సీకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.


నిరసన ర్యాలీలో పాల్గొన్న వామపక్ష, కార్మిక సంఘాల నాయకులు

కేంద్ర బడ్జెట్‌పై నిరసన ర్యాలీ

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై నిరసనగా వామపక్ష, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. షాపూర్‌నగర్ రైతుబజార్ నుంచి ఉషోదయ టవర్స్ వరకు నిర్వహించిన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పాల్గొన్నారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నిరసన ర్యాలీలో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ, టీయూసీఐ, ఐఎఫ్‌టీయూ నాయకులు పెద్దఎత్తున పాల్గొని బడ్జెట్‌పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. కార్మిక, రైతు, విద్యార్థులకు మొండిచేయి చూపారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు గుంజ శ్రీనివాస్, గూడ ఐలయ్య గౌడ్, సీపీఎం నాయకులు కె.లక్ష్మణ్, పి.అంజయ్య, సీపీఐ నాయకులు ఉమమహేశ్వర్‌రావు, క్రిష్ణగౌడ్, జహంగీర్, ఆంజనేయులు, సతీష్‌బాబు, నాగరాజు, జనార్ధన్, జ్యోతి, లలిత, అచ్చమ్మ, కార్మికులు పాల్గొన్నారు.

జాతర పోస్టర్ ఆవిష్కరించిన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో షాపూర్‌నగర్‌లోని కూన శ్రీశైలంగౌడ్ నివాసంలో మెట్‌కానిగూడ, రాజీవ్‌గాంధీనగర్‌లో గల శ్రీమల్లికార్జునస్వామి జాతర పోస్టర్‌ను ఆలయకమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. వివిధ కాలనీలు, బస్తీల నుంచి వచ్చిన నాయకుల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలు, బస్తీల్లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని, ప్రజాపాలనలో సమస్యలు లేని విధంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు పర్ష పాండుయాదవ్, పి. గోపాల్‌యాదవ్, నాగేష్‌యాదవ్, యాదగిరి యాదవ్, బాలయ్య యాదవ్, ఆంజేయులు, శ్రీనివాస్‌యాదవ్, శ్రీశైలంయాదవ్, ఈగ అంజనేయులు, భూపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

హెల్మెట్ పెట్టుకో..

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులు అవగాహన

ప్రాణాలు నిలుపుకో

గాజులరామారం, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): రోడ్లపై ప్రమాదాలు జరగకుండా వాహన దారులకు, డ్రైవర్లకు, విద్యార్థులకు జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది ఇప్పటికే 110వరకు రద్దీ ప్రాంతాలు, ప్రధాన చౌరస్తాలు, ప్రైవేట్ కాలేజీలు, ఆటోస్టాండ్‌లు, లేబర్ అడ్డాల్లో ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వారికి అవగాహన కల్పిస్తూ, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నాలుగు ప్రమాదాలు స్పాట్లు ఉండగా, ఈ ప్రాంతాల్లో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టేందుకు కృషి చేస్తూ, రోడ్డు పక్కన హెచ్చరిక బోర్డులను, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు రహదారిపై జరుగుతున్న ప్రమాదాలను గురించి వివరిస్తున్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు అవగాహన

యువత హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలను వేగంగా నడిపి ప్రమాదాల బారిన పడుతున్నారని, కొన్ని సందర్భాల్లో గాయాలపాలవ్వడమే కాకుండా ప్రాణాలు కోల్పోయి తల్లిదండ్రులకు గర్భశోకాన్ని మిగిలిస్తున్నారు. ఈ విషయంపై జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ ధరించని విద్యార్థులను గుర్తించి, వారికి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తూ, కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. రెండోసారి పట్టుబడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని సూచించారు.



డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్, సిబ్బంది

జంక్షన్ల విస్తరణ

కుత్బుల్లాపూర్ టీ జంక్షన్, జగద్గిరిగుట్ట, షాపూర్‌నగర్, గాజులరామారం, మరికొన్ని చౌరస్తాలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఆ రద్దీని తగ్గించేందుకు జీహెచ్ఎంసీ శాఖల అధికారుల సమన్వయంతో ప్రధాన జంక్షన్లలో రోడ్డు విస్తరణ పనులను చేపడుతున్నారు. ఇప్పటికే గాజులరామారం మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి, రోడ్డు ను విస్తరించే పనులు నిర్వహిస్తున్నారు. అలాగే జగద్గిరిగుట్టలో రహదారి మధ్యలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహాన్ని, షాపూర్ నగర్ చౌరస్తాలో ఉన్న విగ్రహాలను రోడ్డు పక్కనపెట్టి, జంక్షన్ల విస్తరణ చేపడుతున్నారు.

ప్రత్యేక నిఘా..



జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూస్తున్నాం. వేగంగా వెళ్లే ద్విచక్ర వాహనదారులను గుర్తించి జరిమానాలు విధిస్తున్నాం. వాహనదారుల వేగాన్ని నియంత్రించేవిధంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నారు.

\- శ్రీనివాస్, ట్రాఫిక్ సీఐ, జీడిమెట్ల


మా పాఠశాలలో దొంగతనం చేయవద్దని నిరసన తెలుపుతున్న విద్యార్థులు


వైర్లను తీసుకుని స్విచ్ బోర్డులను వదిలిన దృశ్యం

ప్రభుత్వ పాఠశాలలో దొంగలు పడ్డారు

- విద్యుత్ సామగ్రి అపహరణ
- మా స్కూలు పరికరాలు తిరిగివ్వమని చిన్నారుల వేడుకోలు

గాజులరామారం, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : నగర శివారు సూరారం పోలీస్‌స్టేషన్ పరిధి గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కూడా దొంగలు వదల్లేదు. మంగళవారం ఉపాధ్యాయులు పాఠశాలను మూసి వెళ్లిపోయారు. బుధవారం ఉదయం వచ్చే చూసేసరికి పాఠశాల తలుపులు తీసి ఉన్నాయి. దీంతో దొంగలు పడ్డారని గ్రహించిన ఉపాధ్యాయులు లోపలికి వెళ్లి చూడగా ఫ్యాన్లు, విద్యుత్ వైర్లు, ట్యూబ్‌లైట్లు దోచుకెళ్లినట్లు నిర్ధారించారు. గతంలోనూ తలుపులు, కిటికీలను దొంగిలించినట్లు స్థానికులు తెలిపారు. పాఠశాలకు చెందిన చిన్నారి విద్యార్థులంతా గ్రూపుగా ఏర్పడి దొంగ అంకుల్స్. మా పాఠశాలలో దొంగతనం చేసి మాకు కరెంట్ లేకుండా చేశారు.. దయచేసి మా పరికరాలను ఇవ్వండి. మరోసారి పాఠశాలల్లో దొంగతనం చేయవద్దని వినూత్నంగా నిరసన తెలిపారు.

సైబరాబాద్ పరిధిలో సీఐల బదిలీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, సబ్ ఇన్‌స్పెక్టర్‌లు బదిలీ అయ్యాయి. గచ్చిబౌలి ట్రాఫిక్ సీఐగా పనిచేస్తున్న ఎస్.రాజశేఖర్‌రెడ్డిని ఎస్‌హెచ్‌ఓ కేపీహెచ్‌బీ పీఎస్‌కు బదిలీ కాగా, గచ్చిబౌలి డీఐగా పని చేస్తున్న పి.రాజేష్‌ను ఎస్‌హెచ్‌ఓ కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు, రాజేంద్రనగర్ జోన్ స్పెషల్ బ్రాంచీలో పనిచేస్తున్న జి.సురేష్‌ను గచ్చిబౌలి ట్రాఫిక్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. కెపీహెచ్‌బీ పీఎస్ ఎస్‌హెచ్‌ఓగా పని చేస్తున్న ఎం.వెంకటేశ్వర్‌రావును సీటీసీ సైబారాబాద్‌కు బదిలీ చేశారు. అదేవిధంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో పని చేస్తున్న కె.భాస్కర్ (సీటీసీ సైబరాబాద్), ఎన్.సురేష్ (ఎస్‌హెచ్‌ఓ బాలానగర్ ట్రాఫిక్)ను వారి పేరెంట్ యూనిట్ అయిన మల్టీ జోన్-2కు బదిలీచేశారు. వీరితో 20 మంది ఎస్ఐలను సైతం బదిలీ చేస్తూ సైబరాబాద్ అవినాష్ మహంతి ఆదేశాలు బుధవారం జారీ చేశారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు యువకుల ఆత్మహత్య

ఒకరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. మరొకరు సీఏ విద్యార్థి

అమీర్‌పేట, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకున్నారు. ఒకరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కాగా మరొకరు సీఏ చదువుతున్నాడు. ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా బూగారం మండలం బోపాల్‌పూర్ గ్రామానికి చెందిన గంతల కుమార్(28) గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ బీకేగూడ సంజయ్ గాంధీనగర్ కాలనీలో తన స్నేహితుడు గంగాధర్‌తో కలిసి ఉంటున్నాడు. బుధవారం ఉదయం గంగాధర్ బయటకు వెళ్లి తిరిగివచ్చేసరికి కుమార్ ఉరేసుకుని కనిపించాడు. గంగాధర్ ఫిర్యాదు మేరకు అక్కడకు చేరుకున్న పోలీసులు సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. 'ఈ జీవితం నాకు నచ్చలేదు నన్ను క్షమించండి' అని అందులో ఉంది. పోలీసులు కేసు నమోదు చేశారు.

బాపునగర్ హాస్టల్‌లో సీఏ విద్యార్థి..

మంగళవారం రాత్రి సీఏ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కర్నాటక రాయ్‌చూర్ జిల్లాకు చెందిన రాజుశెగ్గి కుమారుడు అమర్‌జిత్ (18) ఎస్ఆర్‌నగర్ బాపునగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటూ సీఏ చదువుతున్నాడు. డిసెంబర్ 22న పరీక్షలు రాసి సొంత గ్రామానికి వెళ్లాడు. పరీక్ష లు సరిగా రాయలేదని బాధపడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. జనవరి 27న మరో పరీక్ష రాయాల్సి ఉండగా తిరిగి నగరానికి వచ్చి హాస్టల్ ఉన్నాడు. మంగళవారం ఉదయం కళాశాలకు వెళ్లాల్సి ఉండగా తన ఆరోగ్యం బాగాలేదని గదిలోనే ఉన్నాడు. రాత్రి 10.30 గంటల సమయంలో రూమ్‌మేట్ ఎంత పిలిచినా తలుపులు తీయకపోవడంతో హాస్టల్ నిర్వాహకులకు తెలియజేశాడు. వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు తెరిచి చూడగా అమర్‌జిత్ ఉరి వేసుకుని కనిపించాడు. ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు విచారణ జరిపి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

ఎండోమెంట్‌లోకి కట్టమైసమ్మ ఆలయం

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): సూరారం కట్టమైసమ్మ దేవాలయాన్ని బుధవారం సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయశాఖ శేఖర్, ప్రణీత్‌కుమార్, ఇన్‌స్పెక్టర్, ఇతర సిబ్బంది డిప్యూటేషన్ స్టాఫ్ ద్వారా దేవాలయాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది. ఈఓగా జైకృష్ణమాచార్యులును నియమించారు. ఈ మేరకు అధికారులు దేవాలయంలోని హుండీతో పాటు ముఖ్యమైనవి తమ ఆధీనంలోకి తీసుకొన్నట్లు తెలిపారు. 8 నుంచి అమ్మవారి జాతరను నిర్వహించేందుకు ఇప్పటికే ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. వారం రోజుల్లో జాతర జరగనున్న తరుణంలో ఒక్కసారిగా ఆలయాన్ని ఎండోమెంట్ స్వాధీనం చేసుకోవడంతో ఆలయ కమిటీ సందిగ్ధంలో పడ్డారనే చెప్పాలి. అయితే ఈ సంవత్సరం వరకు కమిటీ వారే జాతరను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.



ఆలయంలో హుండీలను స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

వీసాలేదు.. పాస్‌పోర్టు లేదు

- నగరంలో పట్టుబడ్డ నైజీరియన్
- డ్రగ్స్ స్మగ్లర్‌గా మారకముందే స్వదేశానికి పంపే ప్రయత్నం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి వీసా, పాస్‌పోర్టు లేకుండా నగరంలో తిరుగుతున్న నైజీరియన్‌ను హెచ్ న్యూ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించిన క్రమంలో ముంబైలో అరెస్టయి, రెండేళ్ల జైలు జీవితం గడిపి వచ్చినట్లు తేలింది. అతడు డ్రగ్స్ స్మగ్లర్‌గా మారకముందే వెంటనే డిపోర్టేషన్ ద్వారా నైజీరియాకు పంపాలని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశించారని హెచ్ న్యూ డీసీపీ వైవీ సుధీంద్ర తెలిపారు. బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ పూర్తి వివరాలు వెల్లడించారు. నైజీరియాకు చెందిన ఇకెచుకువ సెల్విస్టర్ అలియాస్ సెల్విస్టర్ 2012లో బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడు. ముంబైలో క్లాత్ బిజినెస్ చేస్తూ.. ఇక్కడ తక్కువ ధరకు కొనుగోలు చేసిన క్లాత్స్‌ను నైజీరియాకు ఎగుమతి చేసేవాడు. 2019లో ముంబై పోలీసులు సెల్విస్టర్‌ను పాస్‌పోర్టు కేసులో అరెస్టు చేశారు. దాంతో అతను ముంబై సెంట్రల్ జైల్లో జైలు శిక్ష అనుభవించి వచ్చాడు. ఆ తర్వాత ముంబైలోని ఉల్వే ప్రాంతంలో ఉంటున్న నైజీరియన్ స్నేహితుల వద్దకు చేరి అక్కడే ఉంటున్నాడు. స్నేహితులంతా డ్రగ్స్ సరఫరాలో ఆరితేరుతుండగా.. అతను మాత్రం ఇంకా అలాంటి నేరాలకు పాల్పడలేదు. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం హైదరాబాద్‌లో ఉంటున్న స్నేహితుల వద్దకు వచ్చాడు. వారు కూడా ముంబై, బెంగళూరుకు చెందిన ప్రధాన డ్రగ్స్ స్మగ్లర్స్‌తో లింకులు ఉన్నవారే కావడం గమనార్హం. సెల్విస్టర్ వారితో కలిసి నగరంలో అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో హెచ్ న్యూ పోలీసులకు సమాచారం అందింది. ఇన్‌స్పెక్టర్ డానియెల్ టీమ్ రంగంలోకి దిగి సెల్విస్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతన్ని విచారించగా.. వీసాగానీ, ఎలాంటి పాస్‌పోర్టుగానీ లేవని, అదే కేసులో గతంలో ముంబైలో అరెస్టయినట్లు తేలింది. హెచ్ న్యూ పోలీసులు ఎఫ్ఆర్ఆర్‌వో సహకారంతో డిపోర్టేషన్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని డీసీపీ సుధీంద్ర వెల్లడించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి సబ్-స్టేషన్ పరిధిలోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ ఉండదని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దూలపల్లి ఎస్ఎస్, స్టీల్ సిటీ, జయభేరి ఫీడర్లలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 వరకు ఈ ప్రాంతాల్లోని కాలనీల్లో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సైకిల్ దుకాణంలో అగ్నిప్రమాదం

- ఇద్దరు వ్యక్తులకు స్వల్పగాయాలు
- మంటలు అదుపు చేసిన జీడిమెట్ల ఫైర్‌సిబ్బంది

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): దూలపల్లి రోడ్డులోని ఓసైకిల్ షాప్ దుకాణంలో బుధవారం సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. జీడిమెట్ల ఫైర్‌సిబ్బంది మంటలను అదుపుచేయడంతో ప్రమాదం తప్పింది. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రతన్‌లాల్ అనే వ్యక్తి దూలపల్లి గ్రామం,ప్రభుత్వ పాఠశాల పక్కన సాయిరాం సైకిల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 5.35 నిమిషాల సమయంలో దుకాణంలో అగ్నిప్రమాదం సంభవించడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో రతన్‌లాల్, షాపులో పనిచేసే మరో యువకునికి స్వల్ప గాయాలయ్యాయి. గ్యాస్ రీఫిల్లింగ్ లేదా విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్ల గాని మంటలు ఎగిసిపడి ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేకాటాడుతున్న 11మంది అరెస్ట్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి): నగర శివార్లలోని దేవరయాంజాల్‌లోని సత్తిబాబు ఫామ్‌హౌజ్‌లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 11మంది వ్యక్తులను ఎస్ఓటీ, పేట్‌బషీరాబాద్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించి అరెస్ట్ చేశారు. వారినుంచి రూ.1,79,310 నగదు, ఐదు సెట్‌ల ప్లేయింగ్ కార్డులు, 11 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోంది

నిజాంపేట్, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా బాచుపల్లి మండలం, ప్రగతినగర్, బాచుపల్లి కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ నిరసనలో పాల్గొన్న సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని కోరారు. కేంద్ర బడ్జెట్‌లో పెట్టుబడిదారులు, కార్పొరేట్‌లు దేశ సంపదను, ప్రకృతి వనరులను లూటీ చేసే విధంగా ప్రవేశపెట్టారని ఆరోపించారు. సామాన్య ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపడే విధంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని, మధ్యతరగతి ప్రజానీకానికి భ్రమలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి, కేటాయింపులు తగ్గించారన్నారు. రాబోయే రోజుల్లో కార్మిక, కర్షక ప్రజా విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యం



బాచుపల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో పాల్గొన్న నాయకులు

పెంపొందించేవిధంగా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో సీఐటీయూ నాయకులు జెమిన్, వెంకటేష్, భాస్కర్, రమేష్, యాదయ్య, రాములు, సువర్ణ, లక్ష్మి, ఐఎన్‌టీయూసీ నాయకులు కోటేశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు.

'అధికార పార్టీ అండతో ప్రభుత్వ భూముల కబ్జా'

గాజులరామారం, ఫిబ్రవరి 5 (ఆంధ్రజ్యోతి) : అన్యాక్రాంతమువుతున్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలని బీజేపీ నాయకులు ఆకుల సతీష్ రెవెన్యూ అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం కుత్బుల్లాపూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ మల్లిఖార్జున్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన బడా నేతల అండదండలతో జరుగుతోన్న భూకబ్జాలను అరికట్టాలని కోరారు. కుత్బుల్లాపూర్ మండలం సర్వే నంబర్ 307 గాజులరామారం రెవెన్యూ పరిధిలోని ఇన్‌కాయిస్ ప్రహరీని అనుకుని ఉన్న సుమారు ఐదెకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి గదులను నిర్మించారని, మరో పదెకరాల భూమిలో మట్టిని నింపి చదును చేస్తున్నారని తెలిపారు. మద్దెల చెరువును ఆనుకుని వెలిసిన అక్రమ కట్టడాలను అధికారులు కూల్చివేసినా, తిరిగి వాటిని నిర్మిస్తున్నారన్నారు. అలాగే 329/1 చింతలచెరువు బఫర్ జోన్‌లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి 45 నిర్మాణాలను చేపట్టి, పేదలకు విక్రయించారన్నారు. అధికార పార్టీకి చెందిన నేతలపై


డిప్యూటీ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నేతలు

క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జయశంకర్ గౌడ్, చందు, తదితరులు పాల్గొన్నారు.


కమిషనర్ కృష్ణారెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

ప్లాస్టిక్ నియంత్రణ వాల్‌పోస్టర్ విడుదలకు వినతి

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 5(ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో ప్లాస్టిక్ కవర్ల వినియోగ నియంత్రణ వాల్ పోస్టర్‌ను విడుదల చేయాలని కమిషనర్ కృష్ణారెడ్డికి కొంపల్లి మార్కెట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. షాపుల యజమానులకు ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా కొంత గడువు ఇవ్వాలని, ప్రతీ వినియోగదారునికి తెలిసేవిధంగా షాపుల ముందు వాల్‌పోస్టర్లను పురపాలక సంఘం అతికించేలా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు తాటి బాలరాజు, జగన్నాథరాజు, వెంకటేష్, సంగమేష్, ఓంకార్ వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఉన్నారు.